ఆంధ్రజ్యోతి

# నవ్య

కుటుంబ కదంబం

8-6-09 • సోమవారం

ఫస్ట్ పర్సన్



# ప్రపంచాన్ని గెలిచా...

## హామ్ రేడియో అంటే...





# లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో యామిని



హైదరాబాద్, న్యూస్‌లైన్: హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అమెచ్యూర్ రేడియోలో పనిచేస్తున్న ఎస్. యామిని లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సంపాదించుకొన్నారు. నేషనల్ రికార్డ్సు -2009 కింద ఈ 22 ఏళ్ల యువతి పేరు నమోదైంది. కాకస్ ఐర్లాండ్, కాస్టారికా, సెంట్రల్ అమెరికాలో గత ఏడాది జరిగిన అమెచ్యూర్ రేడియో యాత్రలో ఆమె నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అమెచ్యూర్ రేడియో తరఫున పాల్గొన్నారు. అమెరికా, ఆసియా, ఐరోపా ఖండాల నుంచి ఈ యాత్రలో పాల్గొన్న 12 మంది బృందంలో యామిని అతి పిన్నవయస్కురాలు కావడం గమనార్హం.

28--5--2009

# Amateur radio member makes it to the Limca Book



**EXPERT BROADCASTER:** *S. Yamini is credited with several national and international recognitions in amateur radio.*

Sadineni Yamini, a member of National Institute of Amateur Radio (NIAR), Hyderabad entered into Limca Book of Records -2009, for being the first Indian woman to participate in an international expedition to an uninhabited, Cocos Island of Costa Rica from February 9 to 13, 2008.

During the trip, Ms. Yamini excelled in using the Earth-Moon-Earth (EME) communication technique, which enables sending e-mails without Internet from remote locations, said a press release from the institute.

Under the EME technique, radio waves would be shot to moon's surface, which in turn would bounce back and captured by earth-based receivers.

Ms. Yamini is credited with several national and international recognitions in the field of amateur radio and serves as an inspiration for the future AR enthusiasts, it added.



హ్యామ్ రేడియోతో యామిని

లిమ్కా బుక్‌లో...

# నగర యువతికి స్థానం

న్యూస్‌టుడే, హైదరాబాద్

లిమ్కాబుక్ ఆఫ్ నేషనల్ రికార్డు-2009లో నగర యువతి స్థానం సంపాదించింది. నేషనల్ అమెచ్యూర్ రేడియోలో అంతర్జాతీయ సమన్వయ కర్తగా పనిచేస్తున్న యామిని ఈ రికార్డు సాధించిన తొలి భారతీయ మహిళగా గుర్తింపు పొందారు. అమెరికా కోస్టారికా ద్వీపంలో హ్యామ్ రేడియో ఆపరేట్ చేసేందుకు వెళ్లిన బృందంలో ఈమె తొలి మహిళ. 2008 ఫిబ్రవరి 9 నుంచి 13 వరకూ ఎముకలు కొరికే చలి, చుట్టూ సముద్రం భయపెట్టే షార్క్ చేపల మధ్య ఆమె ఈ సాహస యాత్రను దిగ్విజయంగా పూర్తిచేశారు.




**అనుమతే కష్టం**

జూరాసిక్‌పార్కు... పేరు వినగానే డైనోసార్లు గుర్తుకొస్తాయి కదూ! ఆ సినిమా చిత్రీకరించింది కూడా ఈ కోస్టారికా ద్వీపంలోనే. అక్కడకు వెళ్లేందుకు అక్కడి ప్రభుత్వం అనుమతి దొరకటమే కష్టం. అలాంటి చోట ఐదు రోజులుండేందుకు అనుమతి పొందిన తొలి భారతీయురాలిగా విజయం సాధించింది యామిని. కొండపై నుంచి ఆపరేట్ చేసేవాళ్ళు. ఓ టెంట్‌లో ఉండాల్సి వచ్చేది. ఈ సాహసాన్ని మెచ్చిన అమెరికా బంగారు పతకంతో సత్కరించింది.



## ఊహించలేదు!: యామిని

అమెచ్యూర్ రేడియోలో కొత్త పరిజ్ఞానం దేశానికి పరిచయం చేయటం మరచిపోలేని అనుభూతి. ఈ రికార్డు సాధిస్తానని మాత్రం అనుకోలేదు. అంతర్జాతీయంగా పలు దేశాల మహిళలు అమెచ్యూర్ రేడియో నిపుణులుగా పేరు ప్రఖ్యాతులు సాధించారు. భారతదేశం నుంచే ఎవరూ లేరనే బాధ ఉండేది. మన దేశంలో కూడా ఉన్నారని నిరూపించాలనే ఎంచుకున్నాం. దాన్ని ఎలాగైనా సాధించాలనే తపన నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఇంటర్నెట్ లేకుండా అమెచ్యూర్ రేడియో ద్వారా ఈ-మెయిల్, ఫొటోలు పంపవచ్చు. రేడియో ల్యాప్‌టాప్ ద్వారా పంపే ఈ పరిజ్ఞానం తీసుకు వచ్చా. సాహసాలు చేసే వాళ్లు చాలా తక్కువ. ఇది మహిళలు, యువతుల్లో స్ఫూర్తి నింపుతుందని ఆశిస్తున్నా. భారతీయ మహిళ మనోధైర్యాన్ని గిన్నిస్ బుక్‌కు చేర్చాలనేది నా లక్ష్యం.